హక్కుల పరిరక్షణ కోసం తరలాలి

- సాగర్‌ను కేఆర్ఎంబీకి అప్పగించిన నీచ చరిత్ర కాంగ్రెస్‌ది: సండ్ర
- 13న నల్లగొండ సభను జయప్రదం చేయాలి: లింగాల, కొండబాల

నల్లగొండ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన హక్కుల పరిరక్షణ బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, కొండబాల

మధిర/ పెనుబల్లి/ కల్లూరు, ఫిబ్రవరి 9: కృష్ణా నది జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఈ నెల 13న నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభకు రైతులు అధిక సంఖ్యలో తరలి రావాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, టీఎస్ సీడ్స్ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని జడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కృష్ణా నది జలాల్లో రాష్ట్రానికి హక్కులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదం చేసిందని ఆరోపించారు. ఈ కృష్ణా నది జలాల వల్ల జిల్లా రైతులకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. అనంతరం 13న జరిగే సభ పోస్టర్లను విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు బంధం శ్రీనివాసరావు, కిశోర్, చేబ్రోలు మల్లికార్జునరావు, పెంట్యాల పుల్లయ్య, వాచేపల్లి లక్ష్మారెడ్డి, వేమూరి ప్రసాద్, బానోత్ కొండ, చిత్తారు నాగేశ్వరరావు, కటికల సత్యనారాయణరెడ్డి, చావా వేణు, పోట్ల ప్రసాద్, కొమ్మినేని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టును కాపాడిన ఘనత బీఆర్ఎస్‌ది: సండ్ర

నాగార్జున సాగర్ ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య విమర్శించారు. పెనుబల్లిలో బీఆర్ఎస్ నాయకుడు కోటగిరి స్వగృహంలో, కల్లూరులో బీఆర్ఎస్ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహనరెడ్డి స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. పదేళ్లుగా ప్రాజెక్టులను కాపాడిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులను కాపాడుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నెల 13న నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభ పోస్టర్లను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కనగాల వెంకట్రావు, భూక్యా ప్రసాద్, చెక్కిలాల లక్ష్మణరావు, మందడపు అశోక్‌కుమార్, తేజావత్ తావునాయక్, ఎస్‌కే గౌస్, చింతనిప్పు శ్రీనివాసరావు, దొడ్డా శ్రీనివాసరావు, వెంకట్‌లాల్, భద్రరాజు, శీలం కోటారెడ్డి, కేతినేని చలపతి, వీరకృష్ణ, మురళి, జొన్నలగడ్డ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా: జీఎం

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 9: సత్తుపల్లి జేవీఆర్ సీహెచ్‌పీ నుంచి రికార్డుస్థాయిలో బొగ్గు రవాణా చేస్తున్నామని జీఎం షాలెం రాజు తెలిపారు. జేవీఆర్ ఓసీ సీహెచ్‌పీలో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 11.37 లక్షల టన్నుల బొగ్గును అధికంగా తీశామని అన్నారు. మొత్తం 20.74 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు చెప్పారు. డీజీఎం యోహాన్, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం దుర్గాప్రసాద్, ఏజీఎం హనా సుమలత, పర్సనల్ మేనేజర్ శివకేశవరావు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడీఏ

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 9: మండలంలోని ఎరువుల షాపులను వ్యవసాయ శాఖ కూసుమంచి డివిజన్ సంచాలకుడు ఎస్.విజయచంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారి వీ.నాగేశ్వరరావు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. కొండాపురం, ముత్తగూడెం, ఎం వెంకటయపాలెంలోని షాపులలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎంఆర్‌పీ కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'గొర్రెల పథకం డీడీల నగదు తిరిగి చెల్లించాలి'

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 9: సబ్సిడీ గొర్రెల కోసం తమ వాటాధనంగా గతంలో తాము తీసిన డీడీల్లో తమ నగదును తమకు తిరిగి చెల్లించాలని మండలంలోని తెట్టెలపాడుకు చెందిన గొర్రెల పథకం లబ్ధిదారులు కోరారు. ఈ మేరకు శుక్రవారం పశుసంవర్ధక శాఖ డీడీ స్వర్ణలత, తిరుమలాయపాలెం పశువైద్యాధికారి అనుషాలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన గొర్రెల పథకం కోసం తాము ఒక్కొక్కరమూ రూ.43,750 చొప్పున తమ వాటా ధనాన్ని డీడీ రూపంలో చెల్లించామని అన్నారు. తమకు గొర్రెలు మంజూరు చేయనందున తమ నగదును తమకు చెల్లించాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది పెద్దాయి చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కనపర్తి మరియ దాసు**, S/o: **(లేటు) కోటయ్య**, వయస్సు : 42సం॥లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ.నెం. 6-517, ఖమ్మంపాడు, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్టారు వారికి చెందిన మధిర సబ్ రిజిష్ట్రారు వారి అధికార ప్రాంతములో ఖమ్మం జిల్లా పరిషత్ మధిర మండల పరిషత్ ఖమ్మంపాడు గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన ఖమ్మంపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో గల ఖమ్మంపాడు గ్రామ మందుగల (ఎస్.ఎస్.మెంబ్ నెం. 534) ఇ.నెం. 10-17గా గల ఆర్.సి.సి. గృహము కట్టుబడి విస్తీర్ణం : చ॥అ॥ 238.83లు, రేకుల గృహ నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 149.48లు, ఏ.సి.సి. టాయిలెట్స్ నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 56లు ఇందులో గల కరెంట్ మీటర్, నీటిపంపు, యుక్తముగాగల మొత్తం స్థల విస్తీర్ణం : చ॥గ॥ 389.77లు, **డాక్యుమెంట్ నెం. 261/2024** గా గల స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణము** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : బంక ఆనందరావు గారి ఇల్లు, **ఉత్తరము** : బంక లలితమ్మ గారి స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది పెద్దాయి చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పాలిమేర ఆనందరావు**, S/o: **ఇప్సాకు**, వయస్సు : 36సం॥లు, నివాసం : ఖమ్మం పాడు గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి-1 : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మధిర సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా మధిర మండల మధిర మున్సిపాలిటీ ఏరియాలోని దిదుగుపాడు గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన సర్వే నెం. 27, ప్లాట్ నెం. 12 భాళీ స్థలం విస్తీర్ణం : 200 చ॥గ॥లకు **డాక్యుమెంట్ నెం. 3197/2023** గా గల ఆస్తికి హద్దులు :**తూర్పు:** మేళ్ళ చెరువు లక్ష్మీ నరసింహారావు గారి భూమి, **దక్షిణము** : షేక్ కరీముల్లా గారి స్థలం, **పడమర** : 20 అడుగుల వెడల్పు గల ప్రతిపాదిత రోడ్డు, **ఉత్తరము** : సయ్యద్ రఫియాబేగం గారి స్థలం.

షెడ్యూలు ఆస్తి-2 : ఖమ్మం జిల్లా రిజిష్టారు వారికి చెందిన మధిర సబ్ రిజిష్టారు వారి అధికార ప్రాంతములో ఖమ్మం జిల్లా పరిషత్ మధిర మండల పరిషత్ ఖమ్మంపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో గల ఖమ్మంపాడు గ్రామ మందుగల (ఎస్.ఎస్.మెంబ్ నెం. 567) ఇ.నెం. 10-38/11, గాగల నాలుగు గదుల ఆర్.సి.సి. గృహము కట్టుబడి విస్తీర్ణం : 465.69 చ॥అ॥లు, ఏ.సి.సి. టాయిలెట్స్ నిర్మాణ వైశాల్యం 35 చ॥అ॥లు, ఇందులో గల కరెంట్ మీటర్, నీటి పంపు యుక్తముగా గల మొత్తం స్థల విస్తీర్ణం 154.47 చ॥గ॥లు **డాక్యుమెంట్ నెం. 49/2024** గా గల స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణము** : మోదుగు ఏసు గారి ఇల్లు, **పడమర** : చేకర్లపుడి ప్రభాకర్ రావు గారి ఇల్లు, **ఉత్తరము** : కోట తిరుపతయ్య గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది పెద్దాయి చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **జంగం భూలక్ష్మి**, W/o: **రాములు**, వయస్సు : 42సం॥లు, వృత్తి : కూలీ, నివాసం : ఇ.నెం. 1-533, అప్పలనరసింహపురం గ్రామము, నేలకొండపల్లి మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిష్టారు మరియు కూసుమంచి రిజిష్టారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలము, చెరువుమాదారం రెవిన్యూ గ్రామ పంచాయితీ గ్రామ కంఠం పరిధిలోని, అప్పలనరసింహారావు గ్రామము నందు గల R.C.C. Roof, H.No. 1-533, భాళీ స్థలం యుక్తముగా గల మొత్తం విస్తీర్ణము : 215-00 చ॥గ॥లు R.C.C. Roof గృహ నిర్మాణ వైశాల్యము : 143-00 Sqf.Fts, అందుగల ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, విద్యుత్ సర్వీస్ మరియు సమస్త శానిటరీ, ఫిక్చర్స్ సహా **డాక్యుమెంట్ నెం. 2880/2023** గా గల స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:** కె.చిన్న గురవయ్య గారి భాళీ స్థలం, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : కె.కొండలే గారి ఇల్లు, **దక్షిణము** : పి.సైదులు గారి భాళీ స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది పెద్దాయి చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కోరే లక్ష్మి నారాయణ**, S/o: **అప్పయ్య**, వయస్సు : 37సం॥లు, వృత్తి : కూలి, నివాసం : ఇ.నెం. 1-98, గన్నవరం గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ వైరా సబ్ రిజిష్టార్ వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా పరిషత్ వైరా మండల పరిషత్, గన్నవరం గ్రామ రెవిన్యూ పరిధి, గన్నవరం గ్రామ పంచాయితి రికార్డులో చేరిన ఇ.నెం. 1-98, ఆసెస్మెంట్ నెం. 108గా గల గృహ సహిత నివేశన స్థలం విస్తీర్ణం : 209.43 చ॥గ॥ ఇందుకు సరియగు : చ॥అ॥ 175.10, అందుగల ఆర్.సి.సి. గృహ నిర్మాణ వైశాల్యం : 1203.96 చ॥అ॥లు గల గృహ సహిత నివేశన స్థలము గన్నవరం గ్రామ పంచాయితి 2వ వార్డులోనే వున్నది. అట్టి గృహము యొక్క వయస్సు : 14సం॥రాలు, గృహమునకు వార్షిక అద్దె : రూ.15,000/-లు గాల **డాక్యుమెంట్ నెం. 2514/2023** గా గల అట్టి నివేశన స్థలము యొక్క హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితి రోడ్డు, **పడమర** : మంచికంటి సాయిలు గారి గృహము (ఇ.నెం. 1-99) **ఉత్తరం** : చిన్నం వెంకటేశ్వర్లు గారి గృహము (ఇ.నెం. 1-83), **దక్షిణము** : రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎన్నికల విధులు సమర్థంగా నిర్వహించాలి

- ఇందుకోసం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- ఎస్‌వోల ట్రైనింగ్ ప్రోగ్రాంలో కలెక్టర్ వీపీ గౌతమ్

తహసీల్దార్లు, ఎస్‌వోల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం/ మామిళ్లగూడెం, ఫిబ్రవరి 9: అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల కోసం తహసీల్దార్లు, సెక్టార్ అధికారులకు కలెక్టరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురైనప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు కొండపల్లి శ్రీరామ్, మదన్‌గోపాల్‌లు పవర్‌పాయిట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారుల విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, జిల్లా సంక్షేమ అధికారి సుమ, తహసీల్దార్లు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దు: కలెక్టర్

టీఎస్ బీపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు త్వరితగతిన లభిస్తున్నాయని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. కేఎంసీలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి ఆయన మాట్లాడారు. ఖమ్మంలో ఒకటి, మధిరలో ఒకటి, సత్తుపల్లిలో మూడు, సుడా పరిధిలో 13, ఫైనల్ లే-అవుట్ల ఆమోదం కోసం 3 కలిపి మొత్తం 21 దరఖాస్తులను పరిశీలించామని, నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులకు కమిటీ ఆమోదం తెలిపామని అన్నారు. వివిధ శాఖల అధికారులు శ్యామ్‌ప్రసాద్, గణేశ్, అప్పారావు, హరికిషన్, శ్రీనివాసులు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

జేబుదొంగల ముఠా అరెస్టు

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 9: రద్దీగా ఉండే ప్రదేశాల్లో ప్రజల వస్తువులను దొంగిలించే అంతర్రాష్ట్ర జేబుదొంగల ముఠాను ఖమ్మం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఏసీపీ హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు చెందిన ఏడుగురు ముఠా సభ్యులు పథకం ప్రకారం ములుగు జిల్లాలో జరుగుతున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లి అక్కడికి వచ్చే భక్తుల విలువైన వస్తువులు, డబ్బును చోరీ చేసేందుకు రైలులో బయలుదేరారని తెలిపారు. నిందితులు ఖమ్మం రైల్వేస్టేషన్‌లో దిగి ఖమ్మం బస్టాండు ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ఈ విషయం బయటపడినట్లు చెప్పారు. నిందితులపై ఖమ్మం వన్ టౌన్, టూటౌన్, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వీరిపై ఆయా జిలాల్లో 50 వరకు కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల్లో విజయనగరం జిల్లాలోని కొత్తవలస మండల కేంద్రానికి చెందిన రావుల పార్వతి, రావుల రమణ, ఎల్.కోట మండలం, రంగాపురం గ్రామానికి చెందిన దాసు యేసుమణి, దాసు యాకూబ్, ఎన్టీఆర్ జిల్లాలోని ఎ.కొండూరు మండలం, మాధవరం గ్రామానికి చెందిన మల్లాది సిద్ధరావు, కొమ్ము రాము, ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం మండలం, తాడువాయి గ్రామానికి చెందిన బూరుగు సత్యనారాయణ ఉన్నట్లు వివరించారు.

30 కిలోల గంజాయి స్వాధీనం

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 9: ఖమ్మంలో గురువారం రాత్రి ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టి 30 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల కథనం ప్రకారం.. నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కాపుకాచి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఓ వాహనాన్ని తనిఖీ చేసి 30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఒడిశాలో గంజాయి సేకరించి మహారాష్ట్రకు తరలిస్తుండగా పట్టుబడ్డారని, పట్టుబడిన సరుకు విలువ రూ.8 లక్షల వరకు ఉంటుందని ఎక్సైజ్‌శాఖ అధికారులు తెలిపారు.

సర్పంచ్‌ల కృషి మరువలేనిది: సండ్ర

మాజీ సర్పంచులు, ఉప సర్పంచులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, ఫిబ్రవరి 9: గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల కృషి మరువలేనిదని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పల్లెల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తులని కొనియాడారు. ఇటీవలే పదవీకాలం పూర్తి చేసుకున్న మండలంలోని 31 మంది సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను మండలంలోని లింగాల గ్రామంలో శుక్రవారం ఆయన సత్కరించి మాట్లాడారు. సర్పంచ్‌ల ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని సాధించవచ్చని ఆలోచించిన గొప్ప నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కట్టా అజయ్‌బాబు, పాలెపు రామారావు, లక్కినేని రఘు, నర్వనేని అంజయ్య, దేవరపల్లి భాస్కరరావు, చావా వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు, రామకృష్ణ, ప్రసాద్, గంగవరపు వెంకటేశ్వరరావు, సరాబు వెంకటేశ్వరరావు, నందిగామ ప్రసాద్, సింగిశాల ప్రసాద్, పద్మ పాల్గొన్నారు.

కాటన్ మిల్లు వద్ద రైతుల ఆందోళన

తరుగుపేరుతో మోసమంటూ అధికారులతో వాగ్వాదం

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 9: మండలంలోని పాతర్లపాడు సమీపంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో పత్తి కొనుగోళ్లలో సీసీఐ అధికారులు మోసాలకు పాల్పడుతున్నారంటూ రైతులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం మిల్లు ఎదుట ఆందోళన చేపట్టారు. సీసీఐ అధికారులు, మిల్లు యజమానులు కుమ్మకై రైతుల పత్తి బాగాలేదనే నెపంతో క్వింటాకు ఐదు కేజీల తరుగు తీసి కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయంయపై సీసీఐ అధికారులు, మిల్లు యజమానులతో రైతులు వాగ్వాదానికి దిగారు. ఎర్రగడ్డకు చెందిన రైతు బత్తుల నర్సింహారావు 60 క్వింటాళ్ల పత్తిని మిల్లుకు తీసుకెళ్లాడు. పత్తి బాగాలేదని సీసీఐ అధికారులు తేల్చారు. క్వింటాకు ఐదు కేజీల తరుగు తీస్తేనే చెప్పారు. దీంతో రైతు సంఘం నాయకుడు బత్తుల రాధాకృష్ణ ఆధ్వర్యంలో మిగతా రైతులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో ధర తగ్గించి క్వింటాకు రూ.6,781 చొప్పున తరుగు లేకుండా కొనుగోలు చేశారు.

'స్మార్ట్‌కిడ్జ్'లో స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన జడ్పీ చైర్మన్



జెండా ఊపి స్పోర్ట్స్‌మీట్‌ను ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9: నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం యాజమాన్యం స్పోర్ట్స్ మీట్ నిర్వహించింది. ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరై క్రీడాపోటీలను ప్రారంభించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్సు పల్టీ.. ప్రయాణికులకు స్వల్ప గాయాలు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 9: సూర్యాపేట - ఖమ్మం ప్రధాన జాతీయ రహదారిపై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పల్టీ కొట్టిన ఘటన మండలంలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి ఒడిశా వెళ్తున్న ప్రైవేట్ బస్సు మండలంలోని మద్దులపల్లి సమీపంలో పల్టీ కొట్టింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులకు సల్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ ఎస్సై నాగుల్‌మీరా తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో ప్రయాణికులను బయటకు తీసి జేసీబీల సహాయంతో బస్సును పైకి లేపారు. క్షతగాత్రులను ఖమ్మంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనలో ఆకాశ్ అన్నావ్ అనే ప్రయాణికుడి కాలు విరిగింది.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి: జడ్పీ సీఈవో

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 9: గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించాలని జడ్పీ సీఈవో వీవీ అప్పారావు అధికారులను ఆదేశించారు. మండలంలోని పిండిప్రోలులో శుక్రవారం పర్యటించిన ఆయన.. మహాలక్ష్మి పథకం కింద ఉచిత కరెంటు లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో రాజేశ్వరీ, పంచాయతీ కార్యదర్శి బాలాజీ పాల్గొన్నారు.

టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం అందజేత

కల్లూరు/ సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 9: కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు 'తోపుడుబండి' ఫౌండేషన్ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు. విద్యార్థుల వార్షిక పరీక్షలు ముగిసే వరకూ ఇలా కొనసాగిస్తామని అన్నారు. కల్లూరులో శుక్రవారం జరిగిన అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యుడు సా